# నినాదం

నిఖార్సైన జర్నలిజం

ఆదివారం **తెలంగాణ ప్రాంతీయం**

27 అక్టోబర్ 2024




## మృతుల కుటుంబాలను పరామర్శించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి



**కొడంగల్ నినాదం**

తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి తన సొంత నియోజకవర్గం కొడంగల్ లో ఇటీవల మరణించిన కాంగ్రెస్ నాయకుల కుటుంబ సభ్యులను శనివారం వెళ్ళి పరామర్శించారు. సిఎం రాకతో కొడంగల్, మద్దూరు మండల కేంద్రాల్లో అధికారులు భారీబందోబస్తుతో అన్నిరకాల ఏర్పాట్లు చేశారు. హైదరాబాద్ నుండి హెలికాప్టర్ లో వచ్చిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హెలిప్యాడ్ దగ్గర హెలికాప్టర్ దిగగానే పలువురు అధికారులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు పుష్పగుచ్ఛాలతో స్వాగతం పలికారు. మద్దూరు మండలానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకుడు సతీష్,బొంరాస్ పేట్ మండలం లోని రేగడి మైలారం గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు నర్సిరెడ్డి లు ఇటీవల అనారోగ్యంతో మరణించారు. విషయం తెలుసుకున్న రేవంత్ రెడ్డి సతీష్ , నర్సిరెడ్డి ల గృహాలకు చేరుకుని,వారి చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులతో మాట్లాడుతూ, అధైర్యపడవద్దనీ, ఎల్లవేళలా అండగా ఉంటానని పూర్తి భరోసా ఇచ్చారు. సతీష్ తమ్ముడు మణికంఠ ఉద్యోగం ఇవ్వాలని ముఖ్యమంత్రి ని కోరగా ఖాళీలు ఉన్నచోట అవకాశం కల్పించాలని కడ అధికారి వెంకట్ రెడ్డి కి సూచించారు. ముఖ్యమంత్రి వెంబడి చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య, పరిగి ఎమ్మెల్యే టి.రాంమోహన్ రెడ్డి, తాండూరు ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి, మక్తల్ ఎమ్మెల్యే వాకిడి శ్రీహరి, నారాయణ పేట్ జిల్లా గ్రంథాలయ ఛైర్మన్ వార్ల విజయ్ కుమార్, వికారాబాద్ జిల్లా గ్రంథాలయ ఛైర్మన్ రాజేష్ రెడ్డి, కాంగ్రెస్ నాయకులు శ్రీరాంరెడ్డి, రఘుపతి రెడ్డి, ప్రశాంత్ రెడ్డి, నందారం ప్రశాంత్, వెంకట్రాములు గౌడ్,జయకృష్ణ, నర్సిములు గౌడ్, ప్రభుత్వ అధికారులు పాల్గొన్నారు.

## నిరుపయోగంగా కమ్యూనిటీ భవనం

### వినియోగంలోకి తెస్తే యువతకు ద్రోహదపడనున్న కమ్యూనిటీ భవనం



**కోదాడ( నడిగూడెం) అక్టోబర్ 26, (నినాదం న్యూస్):** నడిగూడెం మండల పరిధిలోని కాగితా రామచంద్రపురం గ్రామంలో పదేళ్ల కిందట నిర్మించిన ఎస్సి కమ్యూనిటీ హాల్ పనులు అసంపూర్తిగా కావడంతో నాటి నుండి నేటి వరకు ఆ భవనం నిరుపయో గంగానే మిగిలింది. ఆ సమయంలో కేటాయించిననిధులు స్లాబ్ వరకే సరిపోగా అంతర్గత, విద్యుత్ వంటి పనులు అలాగే మిగిలిపోయాయి. దీంతో ఆ భవనం ప్రజలకు ఉపయోగ పడకుండా ఉంది. మిగిలి పోయిన పనులకు ప్రభుత్వం నిధులు కేటాయించి పనులను పూర్తి చేసి వినియోగంలోకి తీసుకువస్తే గ్రామంలోని యువతకు లైబ్రరీ, కమ్యూనిటీ హాల్, నైపుణ్యాభివృద్ధిని పెంచుకోవడంలో ఎంతగానో ఉపయోగపడుతుందని స్థానికులు అంటున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు, గ్రామ నాయకులు కలుగజేసుకొని కమ్యూనిటీ హాల్ భవనాన్ని పూర్తి స్థాయిలో నిర్మించి ఉపయోగంలోకి తీసుకురావాలని పలువురు గ్రామస్తులు అభిప్రాయాన్ని వ్యక్తం చేస్తున్నారు.


**కమ్యూనిటీ హాల్‌ను అందుబాటులోకి తేవాలి**

**- బాణాల తిరపయ్య, స్థానికుడు.**

గ్రామంలో నిర్మించిన ఎస్సి కమ్యూనిటీ హాల్ పనులను పూర్తి చేయాలి. ఆ భవన పనులు పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తేవాలి. అందుబాటులోకి వస్తే ముఖ్యంగా యువత, విద్యార్థులకు లైబ్రరీగా ఉపయోగ పడుతుంది.

## విద్యారంగ సమస్యలను గాలికి వదిలేసిన ప్రభుత్వం

**- ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి లావుడియా రాజు**




**చౌటుప్పల్,అక్టోబరు 26(నినాదంన్యూస్):** తెలంగాణ రాష్ట్రంలో ఉన్న విద్యారంగ సమస్యలను పట్టించుకోకుండా ప్రభుత్వం పాలనను కొనసాగిస్తుందని ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి లావుడియా రాజు అన్నారు. స్కాలర్షిప్ ఫీజు రియింబర్స్‌మెంట్, విద్యారంగ సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ శనివారం చౌటుప్పల్ మండల కేంద్రంలో ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో వేలాది మంది విద్యార్థులతో ర్యాలీగా వెళ్ళి ఆర్డీవో కార్యాలయం ముట్టడి నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వ మాదిరిగానే ఈ ప్రభుత్వం విద్యారంగాన్ని విస్మరించిందన్నారు. మూడు సంవత్సరాలుగా 6300 కోట్ల స్కాలర్‌షిప్‌లు, ఫీజు రియంబర్స్మెంట్ రాక విద్యార్థులు అల్లాడిపోతున్నారని తెలిపారు. పత్రికా ప్రకటనకే పరిమితం అవుతున్న ఈ ప్రభుత్వం హామీల విషయంలో శూన్యం ప్రదర్శిస్తుందని, తెలంగాణ రాష్ట్రంలో విద్యార్థులు ప్రైవేట్ యాజమాన్యాలు కళాశాలల బందు చేసే పరిస్థితి నెలకొన్నదని తెలియజేశారు. విద్యార్థులు రోడ్లపై నిరసన కార్యక్రమాలు చేపట్టిన ప్రభుత్వం ఎందుకు స్పందించడం లేదని ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. తక్షణమే పెండిరగ్ స్కాలర్‌షిప్‌లు విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఈ ధర్నాకు డివైఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు పల్లె మధు కృష్ణ మద్దతు తెలుపగా, ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ చౌటుప్పల్ మండల ఉపాధ్యక్షులు తిగుళ్ల శ్రీనివాస్ ,ఎస్ఎఫ్ఐ జిల్లా కమిటీ సభ్యులు జగన్ నాయక్, పట్టణ అధ్యక్షులు దాసరి ప్రకాష్, మండల కమిటీ సభ్యులు రుద్రగోని మధు, రామ్ ,నందు, విక్రమ్, నందు, అఖిల, అక్షయ, నందీశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

## ది కోదాడ మినీ లారీ ఓనర్స్ అసోసియేషన్ నూతన కమిటీ ఎన్నిక

**కోదాడ,అక్టోబర్ 26 (నినాదం న్యూస్):** కోదాడ పట్టణంలో మినీ లారీ ఓనర్స్ అసోసియేషన్ ఆఫీస్ నందు కార్యవర్గ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో మినీ లారీ ఓనర్ అసోసియేషన్ నూతన కమిటీని ఎన్నుకోవడం జరిగింది. నూతన అధ్యక్షుడిగా షేక్ నయీమ్, ఉపాధ్యక్షుడిగా సయ్యద్ ఫక్రుద్దీన్, ప్రధాన కార్యదర్శిగా నర్రా శేషు, సహాయ కార్యదర్శులుగా షేక్ హన్ను, షేక్ రఫీ, కోశాధికారిగా షేక్ షఫీ, కార్యవర్గ సభ్యులుగా షేక్ పాషా, రాజాలు, శ్యాంరెడ్డి, నసీర్, ఖాదర్ జానీ, అఖిల్, గౌరవ సలహాదారుగా షేక్ ఖాజా మెుఇుద్దీన్, వెంకట రత్నం, గౌరవ అధ్యక్షుడుగా షేక్ ఖాజా మొయి నుద్దీన్‌లను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్షుడు షేక్ నయీమ్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరు ట్రాఫిక్ నియమ నిబంధనలు పాటించాలని, మత్తు పదార్థాలు సేవించి డ్రైవింగ్ చేయడం చట్టరిత్యా నేరం కాబట్టి వాటికి దూరంగా ఉండాలని అన్నారు. ఏదైనా ప్రమాదం అనుకోకుండా జరిగితే తప్పకుండా పోలీసులకు సమాచారం అందించాల్సిన బాధ్యత మనందరికి ఉందని అయన సూచించారు.



## రాష్ట్ర వ్యవసాయ కమిషన్ సభ్యులు
# కేవిఎన్ రెడ్డికు ఘన సన్మానం



**మహేశ్వరం, అక్టోబర్ 26 (నినాదం న్యూస్)**
తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ కమిషన్ సభ్యులుగా నియమితులైన కేవిఎన్ రెడ్డికు కల్వకుర్తి బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు విజయకుమార్ రెడ్డి నాయకులతో మర్యాదపూర్వకంగా కలిసి పూలమాలలు వేసి శాలువతో ఘనంగా సన్మానిస్తూ ప్రత్యేక అభినందనలు తెలిపారు. శనివారం ఈ సందర్భంగా కాయితి విజయ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా తీసుకున్న వ్యవసాయరంగం మొట్టమొదటిసారిగా వ్యవసాయ కమిషన్ ఏర్పాటు చేశారు. ఈ వ్యవసాయ కమిషన్ లో కొండారెడ్డిపల్లి రైతుబిడ్డ జలసాధన సమితి నాయకులు కెవిఎన్ రెడ్డి సభ్యులుగా నియమించడం జరిగింది. కెవిఎన్ రెడ్డి తన జీవితమంతా పోరాటాల మాయం, రైతు సమస్యలపై గళం ఇప్పి రాష్ట్రస్థాయిలో రైతుల పాలిత ఒక శక్తిగా మారి, కల్వకుర్తి లిఫ్ట్ ఇరిగేషన్ సాధించాలని క్రియాశీలక భూమిక పోషించి, స్వరాష్ట్ర సాధన కోసం పల్లె పల్లెకు పాదయాత్ర ద్వారా తెలంగాణ నినాదాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లిన నేత కెవిఎన్ రెడ్డి వ్యవసాయ కమిషన్ సభ్యులుగా నియమించినందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికు ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో విజయభాస్కర్, ముత్యాల రెడ్డి అభిమానులు పెద్దలు కార్యకర్తలు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## బాలాజీ స్వామి ఆలయంలో అన్న ప్రసాద వితరణ



**అల్వాల్, అక్టోబర్ 26 (నినాదం న్యూస్)**
బాలాజీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో శనివారం అన్న ప్రసాద వితరణ జరిగింది. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ఆలయ సిబ్బంది సురేందర్, వెంకట్ రెడ్డి, శివరామకృష్ణ, తేజ భాస్కర్ భక్తులు పాల్గొన్నారు.

## పోయిన పాస్ పోర్ట్ దొరికితే ఇవ్వండి

**మల్లాపూర్, అక్టోబర్ 26 (నినాదం న్యూస్):**
మల్లాపూర్ మండలంలోని రాఘవపేట్ గ్రామానికి చెందిన చిట్యాల నవీన్ 36 సం, ఆగస్టు 20 రోజున మెట్ పల్లి నుండి స్వగ్రామానికి వస్తుండగా మార్గం మధ్యలో బ్యాగ్ పడిపోయింది. అందులో పాస్ పోర్ట్ (నం:S6479825) ఇతర విలువైన పత్రాలు ఉన్నాయని ఎవరికైనా దొరికినచో 9640834353 నంబర్‌కి తెలుపగలరని కోరారు. దొరికిన పాస్ పోర్ట్ ఇచ్చిన వారికి తగిన పారితోషికం ఇవ్వబడును అన్నారు.

## విద్య మండలి వైస్ చైర్మన్‌కు శుభాకాంక్షలు

**అల్వాల్, అక్టోబర్ 26( నినాదం న్యూస్) :** తెలంగాణ ఉన్నత విద్య మండలి వైస్ చైర్మన్‌గా నియమితులైన ప్రొఫెసర్ ఇటికల పురుషోత్తంను తన సహో గృహములో కలిసి శుభాకాంక్షలు తెలిపారు. మేడ్చల్ మల్కాజ్గిరి టీజేఎస్ పార్టీ నాయకులు ఏర్పుల దయాకర్, ప్రధాన కార్యదర్శి రెడ్డిపల్లి శ్రీనివాస్, దయాకర్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.



# మెట్రో రైల్ ఏర్పాటుకు కృషి

### - మంత్రి శ్రీధర్ బాబు



**అల్వాల్, అక్టోబర్26 (నినాదం న్యూస్)**
మెట్రో రైల్ ఫేస్ -2 లో బాగంగా పారడైస్ నుంచి కొంపల్లి- మేడ్చల్ , జూబ్లీ బస్టాండ్ - అల్వాల్ మీదుగా శామీర్ పేట వైపు మెట్రో రైలు సౌకర్యాలన్ని కల్పించాలని కోరుతూ మేడ్చల్ మెట్రో సాధన సమితి ప్రతినిధులు, మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంతరావుతో కలిసి మంగళవారం రాష్ట్ర ఐటీ, ఇండస్ట్రీస్ శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబును కలిసి వినతి పత్రాన్ని అందజేశారు. నిత్యం రద్దీగా ఉండే మేడ్చల్ జిల్లా ప్రాంత వాసులు ట్రాఫిక్ సమస్యతో సతమతమౌతున్నారనీ , జూబ్లీ బస్టాండ్ నుంచి అల్వాల్ మీదుగా శామీర్ పేట వరకు, పారడైజ్ నుంచి కొంపల్లి మీదుగా మేడ్చల్ వైపు మెట్రో రైలు సౌకర్యాన్ని కల్పించేందుకు తగిన చర్యలు చేపట్టాలని కోరారు. ఇప్పటికే ప్రణాళికలో ఉన్న జూబ్లీ బస్టాండ్ - షామీర్పేట్ సింగల్ డెక్ ఫ్లై ఓవర్ ని డబల్ డెక్ ఫ్లైఓవర్ గా మార్చాలని , అందులో మెట్రోని చేర్చాలని డిమాండ్ చేశారు. అలాగే డైరీ ఫార్మ్ నుండి మేడ్చల్ వరకు మెట్రో రూట్ ని కూడా మెట్రో పేస్-2 లో చేర్చాలని డిమాండ్ చేశారు. తమకు మెట్రో రైలు సౌకర్యం కల్పించాలని పలు మార్లు విజ్ఞప్తులు చేసినప్పటికీ ఫలితం లేదన్నారు. గత తొమ్మిది నెలలుగా, బోయిన్ పల్లి, కొంపల్లి, సుచిత్ర, మేడ్చల్లో పలుమార్లు ధర్నాలు, నిరసనలు, ఆందోళనలు చేపట్టామనీ.. స్థానికులు మెట్రో సౌకర్యం లేకపోవడంపై నిరాశ వ్యక్తం చేస్తున్నట్లు తెలిపారు. హైదరాబాద్ నగరం మొత్తం మెట్రో విస్తరించింది కానీ ఉత్తరాన నార్త్ హైదరాబాద్ ఉన్న ఏ ప్రాంతానికీ మెట్రో విస్తరణ జరగలేదు, ఇది చాలా అన్యాయమని, మాకు సమ న్యాయం జరగాలని, మిగతా ప్రాంతాలలో లాగా నార్త్ హైదరాబాదులోని ప్రజలు కూడా ఇన్ఫ్రాస్ట్రక్చర్ డెవలప్మెంట్ కోరుకుంటున్నారని డిమాండ్ చేశారు. మేడ్చల్, కొంపల్లి, సుచిత్ర, అల్వాల్, శామీర్పేట్ లాంటి అధిక జనాభా ఉన్న ఉత్తర హైదరాబాద్ వాసులకు మెట్రో రైలు వసతి లేకపోవటం తీవ్ర ఆందోళనకు గురిచేస్తోందన్నారు. నార్త్ హైదరాబాదులోని ప్రాంతాల నుండి ముఖ్యంగా కారా?నా, అల్వాల్, సుచిత్ర, కొంపల్లి, కండ్లకోయ మరియు మేడ్చల్ ప్రాంతాల నుండి ప్రతిరోజు 50 వేల మంది సాఫ్ట్వేర్ ఇంజనీర్లు హైటెక్ సిటీ మరియు గచ్చిబౌలి ప్రాంతాలకు ప్రయాణం చేస్తుంటారని , ఎంతో తీవ్రమైన కాలుష్యంతో ఆరోగ్యం పాడు చేసుకుంటున్నారని, అలాగే ప్రయాణంలో ఎంతో సమయాన్ని వృధా చేసుకుంటున్నారని వివరించారు. ఆఫీసులకి వెళ్లడానికి ఖచ్చితమైన సమయ పాలన చేయడం కూడా కష్టంగా ఉందని చెప్పారు. నార్త్ హైదరాబాద్ మెట్రో , ఇక్కడి ప్రజలకే కాకుండా మొత్తం నార్త్ తెలంగాణ జిల్లాలైన రంగారెడ్డి,మెదక్, కరీంనగర్, మెదక్, నిజామాబాద్ ఆదిలాబాద్ ప్రాంతవాసులకి ఒక ముఖ ద్వారం లాగా ఉపయోగపడుతుందని చెప్పారు.మేడ్చల్ మెట్రో సాధన సమితి సభ్యులుగా మేడ్చల్, శామీర్పేటలను మెట్రో ఫేజ్-2 ప్రాజెక్టులో చేర్చాలని ఉద్యమిస్తున్నా ఈ సమస్య అపరిష్కృతంగానే ఉందన్నారు. నిత్యం పెరుగుతున్న ట్రాఫిక్ సమస్యతో ఇతర ప్రాంతాలకు వెళ్లేందుకు నానా ఇక్కట్లు పడుతున్నామనీ వెంటనే జూబ్లీ బస్ స్టాండు నుంచి శామీర్పేట్‌కు మెట్రో లైన్ వేసి ట్రాఫిక్ సమస్యను పరిష్కరించాలన్నారు. పారడైజ్ నుంచి కొంపల్లి, కండ్లకోయ మీదుగా మేడ్చల్ కు మెట్రో లైన్ వేసి ఇక్కడి ప్రజలు ఎదుర్కొంటున్న ట్రాఫిక్ సమస్యను పరిష్కరించాలని కోరారు. నిత్యం వేలాది వాహనాలతో ఇక్కడి రహదారులు గజిబిజీగా ట్రాఫిక్ వలయంలో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, వెంటనే మెట్రో రైలు సౌకర్యాలన్ని కల్పించాలని కోరారు.ఇక్కడి సమస్యను రాష్ట్ర ముఖ్యమంత్రి , సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి రాబోయే ఫేజ్ 2 మెట్రో విస్తరణ ప్రణాళికలో తగిన ప్రాధాన్యత కల్పించాలని కోరారు.

**సీఎం దృష్టికి తీసుకెళ్తా: మంత్రి హామీ**
ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ పెరుగుతున్న జనసాంద్రతకు మెట్రో రైల్ ప్రయాణం ఒకటే సరియైన పరిష్కారం అని, తాను కూడా కరీంనగర్ వాస్తవ్యున్ని కాబట్టి నార్త్ హైదరాబాద్ మెట్రో అనుసంధానం ప్రాముఖ్యత తెలుసన్నారు. ఈ విషయాన్ని తప్పకుండా సీఎం దృష్టికి తీసుకెళ్తానని, రాష్ట్ర పీఏసీ చైర్మన్, గౌరవ ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ, గౌరవ మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు సమక్షంలో మాట ఇచ్చారు. అలాగే 27 అక్టోబర్ రోజున, సీఎంతో జరిగే పిఎసి సమావేశంలో ఈ విషయాన్ని ఎజెండా లో చేర్చాలని అరికెపూడి గాంధీకి సూచించారు. మంత్రిని కలిసిన వారిలో మేడ్చల్ మెట్రో సాధన సమితి ప్రతినిధులు, వి.మహేందర్ రెడ్డి, సంపత్ రెడ్డి, జార్జ్ , మోహన్ రెడ్డి, చిరంజీవి , రాఘవేందర్, నార్త్ అల్వాల్ అసోసియేషన్ సభ్యులు భూపాల్ రెడ్డి, నర్సింగ్ రావు, గిరిధర్ రావు, దేవేందర్ రెడ్డి, భాస్కర్ రెడ్డి, రాజిరెడ్డి, కృష్ణారెడ్డి, ఫాతిమారెడ్డి తో పాటు పలువురు ప్రతినిధులు పాల్గొన్నారు.

# తెలంగాణ అభివృద్ధి
# సీఎం రేవంత్ రెడ్డితోనే సాధ్యం

**మహేశ్వరం, అక్టోబర్ 26 ( నినాదం న్యూస్):**
కొట్లాడి సాధించుకున్న తెలంగాణ రాష్ట్రాన్ని కాంగ్రెస్ పార్టీతోనే అభివృద్ధి సాధ్యమని, సీఎం రేవంత్ రెడ్డి ప్రతిష్టాత్మకంగా చేపట్టిన పనులు, పండుగలు, సంకల్పమని కల్వకుర్తి ఎమ్మెల్యే కశిరెడ్డి నారాయణరెడ్డి అన్నారు. శనివారం హైదరాబాద్ సైదాబాద్ మండలం పరిధిలో ఎమ్మెల్యే తన స్వగృహంలో కల్వకుర్తి నియోజకవర్గ మాడుగుల మండలం నల్ల వారి పల్లి గ్రామపంచాయతీ కి చెందిన ఎం. శ్రీలత కు రూ.26 వేలు, జె. శివ లీల కు రూ.39 వేలు ముఖ్యమంత్రి సహాయనిధి మంజూరైన చెక్కులను ముఖ్య అతిథులుగా హాజరైన ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి చేతుల మీదగా అందజేశారు. ఎమ్మెల్యేకు బాధితులు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... ప్రతి నిరుపేదల కుటుంబానికి, సీఎం రేవంత్ రెడ్డి తోనే సాధ్యమన్నారు. కొట్లాడి సాధించుకున్న తెలంగాణ రాష్ట్రాన్ని నియోజకవర్గాన్ని ఆదర్శంగా తెలంగాణ రాష్ట్రంలోని తీర్చిదిద్దిన ఘనత సీఎం రేవంత్ రెడ్డి దేని పేర్కొన్నారు. నియోజకవర్గంలో ఎమ్మెల్యే కృషి పట్టుదల, అందరికీ సహాయ సహకారాలు అందిస్తానని ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి పేర్కొన్నారు. డబుల్ బెడ్ రూమ్ లు, జర్నలిస్టులకు ప్లాట్లు, దళిత బంధువు, కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్, సీఎం సహాయ నిధి అనేక పథకాలు ప్రతి కుటుంబానికి ఏదో విధంగా సీఎం రేవంత్ రెడ్డి ప్రతిష్టాత్మకంగా చేపట్టిన పనులు దీపావళి పండుగలు ఆనందంగా నిర్వహించుకోవాలని ఎమ్మెల్యే గుర్తు చేశారు. ఫలాలు రాని వాళ్లకు నేనున్నానని భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో స్థానికులు పార్టీ శ్రేణులు అభిమానులు నాయకులు పెద్దలు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# రోడ్డు ప్రమాదాల నివారణపై అవగాహన

**మహేశ్వరం, అక్టోబర్ 26 (నినాదం న్యూస్)**

రోడ్డు ప్రమాదాలు వాటి నివారణపై పల్లవి మోడల్ పాఠశాల విద్యార్థులకు ఏసిపి నార్త్ జోన్ ట్రాఫిక్ జి. శంకర్ రాజు హైదరాబాద్ సిటీ పోలీస్ కమిషనర్ సివి ఆనంద్ సూచనల మేరకు ట్రాఫిక్ కమిషనర్ విశ్వప్రసాద్, డిప్యూటీ కమిషనర్ ఆఫ్ పోలీస్ ట్రాఫిక్ వన్ రాహుల్ హెగ్డే ఆదేశం అనుసారంగా పేర్కొన్నారు. శనివారం పోలీస్ సంస్కరణ వారోత్సవాలు భాగంగా తిరుమలగిరి ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఉన్న పల్లవి మోడల్ స్కూల్ విద్యార్థిని విద్యార్థులకు ఓపెన్ హౌస్ కార్యక్రమం నిర్వహించారు. ఇందులో భాగముగా స్కూల్ పిల్లలకు ట్రాఫిక్ పోలీస్ సిబ్బంది వాడే పరికరాల గురించి సిగ్నల్స్ గురించి రోడ్డు దాటేటప్పుడు పాటించవలసిన నియమాల గురించి ఏ విధమైన జాగ్రత్తలు తీసుకోవాలని వివరించడం జరిగింది. కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా హాజరైన ఏసిపి నార్త్ జోన్ ట్రాఫిక్ శంకర్ రాజు, ఎల్. మధు బాబు, ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ తిరుమలగిరి ఏఎస్ఐ రమేష్ బాబు ఈ కార్యక్రమంలో పాల్గొని విద్యార్థిని విద్యార్థులకు



సూచనలు అవగాహనలు కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. డ్రైవింగ్ లైసెన్స్ లేకుండా వాహనాలు నడపడం చట్టం వృత్తి నేరమని, 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరు తప్పనిసరిగా లైసెన్స్ తీసుకోవాలని సూచించారు. వాహనం నడిపే ప్రతి ఒక్కరూ హెల్మెట్ ధరించాలని సూచించారు. పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థులు పోలీసుల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఆనంద నిలయుడికి తీరక పూలతో ప్రత్యేక అలంకరణ

**అల్వాల్, అక్టోబర్ 26 (నినాదం న్యూస్)**



ఆనంద్ బాగ్ ఎక్స్ రోడ్ లోని దేవాదాయ ధర్మాదాయ శాఖ ఆధ్వర్యంలోని శ్రీ లక్ష్మీ వేంకటేశ్వర ఆలయంలోని ఆనంద నిలయుడికి శనివారం తీరొక్క పూలతో ఆలయ ప్రధాన అర్చకులు ముడుంబై వెంకట రమణ చార్యులు అద్భుత అలంకరణ చేశారు. ఆలయంలోని ఉపాయంలో కొలువుదీరిన శ్రీ లక్ష్మీ అమ్మవారికి విశేషాలంకరణ చేశారు. అధిక సంఖ్యలో భక్తులు స్వామివారిని దర్శించుకొని తీర్థ ప్రసాదాలు స్వీకరించారని ఆలయ ఈఓ ఏబి రవీందర్ రెడ్డి అన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు తులసి వేంకట రమణ చార్యులు, కొండపాక వేణు గోపాల చార్యులు, క్లర్క్ సంద్ర సుధాకర్, శ్రీవారి సేవ భక్త బృందం, అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

# సోషలిస్టు పార్టీ రాష్ట్ర, ఇండియా, ప్రధాన కార్యదర్శిగా నిరటి ఆంజనేయులు నియామకం

**-నియామక పత్రం పత్రం అందజేసిన, రాష్ట్ర అధ్యక్షురాలు రచ్చ సుభద్ర రెడ్డి**




**చేవెళ్ల అక్టోబర్ 26 (నినాదం న్యూస్ ):**

సోసిలిస్ట్ పార్ట ఇండియా తెలంగాణ రాష్ట్ర, ప్రధాన కార్యదర్శిగా రాష్ట్ర కన్వీనర్ గా నీరటి ఆంజనేయులు ముదిరాజ్ ను, సోషలిస్ట్ పార్టీ రాష్ట్ర అధ్యక్షురాలు శ్రీమతి రచ్చ సుభద్ర రెడ్డి, ఎన్నుకున్నారు. అనంతరం శుక్రవారం 25 వ తేదిన రాష్ట్ర పార్టీ కార్యాలయంలో వారికి నియామక పత్రం అందజేశారు. ఈ సందర్భంగా నూతన కన్వీనర్ గా ఎన్నుకోబడ్డ ఆంజనేయులు మాట్లాడుతూ నా మీద నమ్మకం ఉంచి నాకు ఈ బాధ్యత లు ఇచ్చినందుకు రాష్ట్ర పార్టీ అధ్యక్షురాలు మరియు సీనియర్ నాయకులందరికి ధన్యవాదములు తెలుపుతున్నాను. కార్మికులకు, కర్షకులకు రైతులకు, భూనిర్వాసితులకు ఎల్లవేళలా అందుబాటులో ఉండి మద్దతుగా ఉంటూ రాష్ట్ర పార్టీ నిర్ణయం మేరకు ఎప్పటికి కార్యకర్తలు, ప్రజలకు అందుబాటులో ఉంటానని తెలియచేస్తున్నాను, బూనిర్వాసితులకు , గత ప్రభుత్వం హయాంలో జరిగిన అన్యాయం పై చందానవెల్లి తో పాటు జిల్లా రాష్ట్ర వ్యాప్తంగా ఎక్కడికైనా వెళ్లి పార్టీతరపున పార్టీ మద్దతుతో పోరాడి సంగటిత అసంగాటీత కార్మికులకు, రైతులకు న్యాయం జరిగేలా చేస్తానని ప్రమాణం చేస్తున్నాను. ఈ కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఉచిత వైద్యం శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలి




**మహేశ్వరం, అక్టోబర్ 26 (నినాదం న్యూస్)**

ఉచిత వైద్య శిబిరాలను పేదలు సద్వినియోగం చేసుకోవాలని భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కోలన్ శంకర్ రెడ్డి, కార్పొరేటర్ ఇంద్రవత్ రవి నాయక్ అన్నారు. శనివారం రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం మీర్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ లేనిన్ నగర్ హుడా కమ్యూనిటీ హాల్లో మన తెలుగు ఫౌండేషన్ మమత అకాడమీ ఆఫ్ మెడికల్ సైన్స్ హాస్పిటల్ వారు ఏర్పాటు ఉచిత వైద్య శిబిరాన్ని వైద్యాధికారులతో కలిసి ప్రారంభించారు. నిర్వాహకులు సాయికుమార్ వారి ఆధ్వర్యంలో వైద్యుల నేతృత్వంలో వైద్య సిబ్బంది ఆరోగ్య శిబిరాన్ని చేపట్టారు. ఉచిత వైద్య సేవలు సౌజన్యతో కార్పొరేషన్ పరిధిలోని ఉచిత వైద్యం శిబిరాన్ని నిర్వహించారు, శిబిరంలో స్థానిక ప్రజలు కోసం హెల్త్ క్యాంప్ నిర్వహించి తదితర, వైద్య బిపి, షుగర్ పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... సంక్షేమం కోసం అన్ని చర్యలు తీసుకుంటున్నామని అందులో భాగంగానే ప్రజలకు వైద్య శిబిరాలు ఏర్పాటు చేశామని తెలిపారు, సమాజ సేవలో భాగంగా ఇటువంటి వైద్య శిబిరాలు నిర్వహించడం అభినందనీయమని అన్నారు. పేద ప్రజలకు మెరుగైన వైద్యం అందించేందుకు ముందుకు రావాలని కోరారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజలు శ్రావణ్ కుమార్, ఎడ్ల మల్లేష్, జనరల్ సెక్రెటరీ గాజుల మధు, స్వామి, హనుమంతు వైద్యాధికారులు నాయకులు పెద్దలు యువకులు కార్యకర్తలు అభిమానులు సభ్యులు వైద్య అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# జర్నలిస్టుల అక్రెడిటేషన్ల జీవో 1395ను సవరించాలి

**- మంత్రి పొంగులేటికి టీడబ్ల్యూజేఎఫ్ విజ్ఞప్తి**

**కుత్బుల్లాపూర్, అక్టోబర్ 25 (నినాదం న్యూస్)**

జర్నలిస్టుల అక్రెడిటేషన్ కార్డులకు సంబంధించి నియమ నిబంధనల మార్పు కోసం ప్రభుత్వం జారీ చేసిన జీవో 1395 లోపభూయిష్టంగా,ఏకపక్షంగా ఉన్నదని, ఈ జీవోను వెంటనే సవరించి ప్రభుత్వం వేసిన అన్ని జర్నలిస్టు సంఘాలకు, చిన్న పత్రికలకు, మహిళా జర్నలిస్టులకు అవకాశం కల్పించాలని తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ (టీడబ్ల్యూజేఎఫ్) డిమాండ్ చేసింది. ఈ మేరకు ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షుడు మామిడి సోమయ్య, ప్రధాన కార్యదర్శి బి.బసవపున్నయ్య, ఉపాధ్యక్షులు పులిపలుపుల ఆనందం, బండి విజయ్ కుమార్, ఎల్గొయి ప్రభాకర్, తదితరులు శనివారం రాష్ట్ర సమాచార,పౌరసంబంధాలు, రెవెన్యూశాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిని కలిసి వినతి పత్రం సమర్పించారు. ఇటు ప్రభుత్వానికి,అటు ప్రజలకు మధ్య వారధిగా ఉంటూ గురుతర బాధ్యతలను నిర్వర్తిస్తున్న జర్నలిస్టులు సమాజం బాగోగులే లక్ష్యంగా పనిచేస్తూ సర్కారుకు సహకరిస్తున్నారని, అలాంటి జర్నలిస్టులకు గుర్తింపు కోసం ప్రభుత్వం సమాచార శాఖ నుంచి అక్రెడిటేషన్ కార్డులను జారీ చేస్తున్నారని పేర్కొన్నారు. తెలంగాణలో 2015 లో అక్రెడిటేషన్ రూల్స్ తో పాటు జర్నలిస్టు సంఘాలకు ప్రాతినిధ్యం కల్పిస్తూ జీవో 239 ను అప్పటి ప్రభుత్వం విడుదల చేసిందని, రూల్స్ ఫ్రేమ్ చేయ డానికి మాజీ సంపాదకులు రామచంద్ర మూర్తి నేతృత్వంలో అల్లం నారాయణ, కే. శ్రీనివాస్ రెడ్డి, క్రాంతికిరణ్, కే శ్రీనివాస్ ఇతర సీనియర్ ఎడిటర్లతో కలిపి కమిటీ వేసి అక్రెడిటేషన్ ల మార్గదర్శకాలు రూపొందిం చారని తెలిపారు. వాటిని జీవో 239 ద్వారా ఆమోదించి గత పదేండ్లుగా అమలు చేస్తున్నారని, అయితే తాజాగా అక్రెడిటేషన్ రూల్స్ మార్చేందుకు ప్రభుత్వం జీవో 1395ను జారీ చేసిందని ఈ జీవో అసంబద్ధంగా ఉందని పేర్కొన్నారు. ఈ జీవోకు సవరణ చేయాలని డిమాండ్ చేశారు. గతంలో ఇచ్చిన జీవో 239 ప్రకారం మూడు జర్నలిస్టు సంఘాలకు అవకాశం ఇవ్వాలని, ప్రస్తుతం అటువంటి అవకాశం ఇవ్వలేదని, చిన్న పత్రికలను, మహిళా జర్నలిస్టులను పట్టించుకోలేదని వారు మంత్రికి వివరించారు. ఏకపక్ష ధోరణి, తప్పుడు నిర్ణయాల వల్ల ప్రభుత్వం విమర్శలకు గురయ్యే అవకాశం ఉందని, ఈ విషయంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పునరాలోచించి తాజా జీవో 1395 ను సవరించాలని వారు కోరారు. జర్నలిస్టు సంఘాలతో పాటు చిన్నపత్రికలకు, మహిళా జర్నలిస్టులకు కమిటీలో అవకాశం ఇవ్వాలని డిమాండ్ చేశారు. అనంతరం వారు సమాచార పౌర సంబంధాల శాఖ కమీషనర్ హను మంత రావుకు ఇచ్చే వినతి పత్రాన్ని జాయింట్ డైరెక్టర్ జగన్ కు సమర్పించారు. మంత్రిని కలిసిన వారిలో ఫెడరేషన్ రాష్ట్ర కార్యదర్శులు ఎస్ కే సలీమా, చంద్రశేఖర్, రాజశేఖర్, నేషనల్ కౌన్సిల్ మెంబర్ రమాదేవి, హెచ్ యూజే కార్య నిర్వాహక కార్యదర్శి నాగవాణి, పి.విజయ పాల్గొన్నారు.





# పోలీసుల ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం

**సూర్యాపేట జిల్లా ప్రతినిధి అక్టోబర్ 26 (నినాదం న్యూస్)**
పోలీసు అమరవీరుల సంస్మరణ వారోత్సవాలలో భాగంగా శనివారం జిల్లా పోలీస్ కార్యాలయంలో పోలీసులు రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ సన్ ప్రీత్ సింగ్ మాట్లాడుతూ పోలీసు అమరవీరుల త్యాగాలను స్మరించుకుంటూ రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేశామని తెలిపారు. రక్తదానం మహాదాన మని అత్యవసర సమయాలలో ఎంతోమంది రోగులు రక్తం అందక ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. సిబ్బంది యువత పెద్ద ఎత్తున తరలివచ్చి రక్తదానం చేయడం అభినందనీయమని కొనియాడారు.

ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ నాగేశ్వరరావు, ఏఆర్ అదనపు ఎస్పీ జనార్దన్ రెడ్డి, వి ఆర్ డి ఎస్ పి నరసింహ చారి ,సూర్యాపేట డిఎస్పి రవి, ఆర్ఐ నారాయణ రాజు, పట్టణ సిఐ రాజశేఖర్, సురేందర్ రెడ్డి, శ్రీను పాల్గొన్నారు.

# నేను రాను బిడ్డ సర్కార్ దవాఖానకు..





**కోదాడ( అనంతగిరి), అక్టోబర్ 26 (నినాదం న్యూస్):**
నేను రాను బిడ్డ సర్కార్ దవాఖానకు అంటూ రెండు దశాబ్దాల క్రితం ఓ సినీ కవి అన్న పలుకులు నేటికీ అక్షర సత్యాలేనని నిరూపిస్తున్నారు మన వైద్యశాఖ అధికారులు. ప్రభుత్వాలు పేదోడికి కార్పొరేటర్ స్థాయి వైద్యం అందిస్తున్నామంటూ డంకాబజాయించి చెబుతున్న వాస్తవికతంగా గ్రామీణ ప్రాంతాలలో ఉన్న ప్రభుత్వ ఆసుపత్రులలో మాత్రం అవి ఏమీ కూడా కనిపించిన దాఖలాలు లేవు. అడిగేవారు పట్టించుకునే వారు లేకపోవడంతో ఆసుపత్రుల పనితీరు అస్తవ్యస్తంగా మారింది. ప్రభుత్వాలు కేవలం పట్టణ ఆసుపత్రుల అభివృద్ధికై నిధులు కేటాయిస్తున్నప్పటికీ గ్రామీణ ప్రాంతాలలోని ప్రజలకు నిత్యం అందుబాటులో ఉండే ప్రభుత్వ ఆసుపత్రులను మాత్రం నిర్లక్ష్యం చేస్తుందనే ప్రజల నుండి ఆరోపణలు బలంగా వినిపిస్తున్నాయి. ఈ ఆరోపణలను నిజం చేసేలా అనంతగిరి మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం కనిపిస్తుంది. రోగుల రోగాలపై డాక్టర్ల పర్యవేక్షణ కరువైందని, ఓపిలు అన్ని రికార్డులకే పరిమితమవుతున్న తీరు ప్రజలను విస్మయానికి గురిచేస్తుంది. ఆరోగ్య కేంద్రంలో విధులు నిర్వహిస్తున్న వైద్యులు సెలవులపై వెళ్లడంతో వారి స్థానంలో ఇన్చార్జిగా మరొక డాక్టర్ని నియమించాల్సి వచ్చింది. కానీ ఆరోగ్య కేంద్రంలో ఇన్చార్జి డాక్టర్గా ఎవరు విధులు నిర్వహిస్తున్నారో తెలియక రోగులు అయోమయానికి గురవుతున్నారు. అరకొరగా వచ్చే రోగులను సైతం సంబంధిత ఆరోగ్య సిబ్బంది పట్టించుకోవడంలేదనీ రోగులు ఆరోపిస్తు న్నారు. ఓపీలు నమోదు చేయాల్సిన పుస్తకాల్లో మాత్రం ఎక్కువ శాతం రోగుల పేర్లు నమోదు చేయడం విడ్డూరం. తారీకుల ప్రకారంగా పేషెంట్లు రికార్డులను నమోదు చేయాల్సి ఉంటుంది. గర్భిణీ స్త్రీలకు హాస్పటల్ ఆవరణంలో కనీస వసతులు లేక అవస్థలు పడుతున్నారు. గర్భిణీ స్త్రీలకు సరైన వైద్యులు, వసతులు, లేక త్రిపురవరం ఆరోగ్య కేంద్రం కు పంపిస్తున్నారనే మాటలు వినిపిస్తున్నాయి.

## ఆరోగ్య కేంద్రంపై ఆరోపణలు అవాస్తవం..

**– ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్య అధికారి, రంజిత్ రెడ్డి.**

ఆరోగ్యం కేంద్రంపై వస్తున్న ఆరోపణలు అవాస్తవం. ప్రత్యేక రికార్డులో ఓపీలు నమోదు చేయాల్సిన అవసరం లేదు. విధులలో లేకపోయినా ఇతర గ్రామాలలో కేటాయించిన ఆరోగ్య ఉప కేంద్రాల డాక్టర్లను ఇన్చార్జిలుగా హాస్పిటల్ కు పంపించామని, రోగుల నమోదు వారు నిత్యం పొందుపరుస్తున్నారని చెప్పుకొచ్చారు. ఆరోగ్య కేంద్ర ఆవరణంలో మరుగుదొడ్లు, నిర్మితమై ఉన్నాయని, వాటిని నిత్యం శుభ్రపరుస్తూ, వినియోగంలోకి తెస్తున్నామని తెలిపారు.

# అల్వాల్‌లో రెచ్చిపోతున్న దోపిడి దొంగలు

**అల్వాల్, అక్టోబర్,26 (నినాదం న్యూస్)**
అల్వాల్ పోలీస్ స్టేషన్ పరిధిలోని మచ్చ బొల్లారంలో ఓ ఇంట్లో దొంగతనం ప్రేమ్ నగర్ కాలనీలో నివాసం ఉంటున్న శివ రాం ప్రసాద్ ఇంట్లో చోరీ రూ. 15 లక్షల విలువైన బంగారు, వెండి ఆభరణాలను అపహరించుకుని పరారైన దుండగులు పుట్టినరోజు వేడుకల నిమిత్తం రాజమండ్రికి వెళ్లి తిరిగి వచ్చేలోపు దొంగతనం జరిగినట్లు గుర్తించిన కుటుంబ సభ్యులు ఘటన స్థలనికి చేరుకున్న పోలీసులు.. కేసు నమోదు చేసి సీసీ కెమెరాలు ఆధారంగా పోలీసులు దర్యాప్తు ప్రారంభించారు.



# నిత్యవసర వస్తువుల ధరలను తగ్గించాలి : సిపిఎం

**కుత్బుల్లాపూర్, అక్టోబర్ 26 (నినాదం న్యూస్)**
దేశవ్యాప్తంగా రోజురోజుకు పెరుగుతున్న నిత్యవసర వస్తువుల ధరలను వెంటనే తగ్గించాలని సిపిఎం కుత్బుల్లాపూర్ మండల కమిటీ ఆధ్వర్యంలో షాపూర్ నగర్ రైతు బజార్ నుండి శుభం హోటల్ భవన నిర్మాణ కార్మికుల, చౌరస్తా వరకు నిరసన ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం కుత్బుల్లాపూర్ మండల కార్యదర్శి కీలుకాని లక్ష్మణ్ పాల్గొని మాట్లాడుతూ దేశంలో నిత్యవసర సరుకుల ధరలు రోజురోజుకు పెరుగుతున్నాయని వాటిని నియంత్రించడంలో బిజెపి ఎన్డీఏ ప్రభుత్వ నిర్లక్ష్యానికి నిరసనగా పార్టీ కేంద్ర కమిటీ పిలుపులో భాగంగా దేశవ్యాప్తంగా ఆందోళనలు నిర్వహించడం జరుగుతుందన్నారు. ప్రభుత్వ ఆహార సంస్థలలో మూలుగుతున్న బియ్యం, గోధుమలు తదితర నిత్యవసర వస్తువులను పేదలకు ఉచితంగా పంపిణీ చేయాలన్నారు. ధరలు పెంచేందుకు బడాబాబులు బ్లాక్ మార్కెట్ల లో నిలువ ఉంచిన నిత్యవసర వస్తువులను వెలికి తీసి పేదలకు ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల కమిటీ సభ్యులు పసుల అంజయ్య, దేవదానం బి, సత్యం రావుల స్వాతి, ఎండి జాకీర్ హుస్సేన్, డి కరుణా కర్, పార్టీ సీనియర్ నాయకులు జి వెంకన్న, మల్లారెడ్డి టీవీఎస్ రమణ ఆంజనేయులు, శ్రీశైలం, నర్సింలు, భాష కనకయ్య తదితరులు పాల్గొన్నారు.




# ఏఐటీయూసీ 105వ ఆవిర్భావ దినోత్సవాన్ని విజయవంతం చేయండి

**చేవెళ్ల అక్టోబర్ 26( నినాదం న్యూస్):**
ఏఐటియుసి ఆవిర్భావ దినోత్సవాన్ని విజయవంతం చేయాలని ఏటియుసి రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు జిల్లా అధ్యక్షుడు రామస్వామి,ఏ టి యు సి జిల్లా కార్యదర్శి వడ్ల సత్యనారాయణ పిలుపునిచ్చారు.
ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ1920 అక్టోబర్ 31వ తేదీన ఏర్పడిన మొట్టమొదటి కార్మిక సంఘం ఏఐటియుసి అని బ్రిటిష్ వాళ్ళు భారతదేశాన్ని పరిపాలిస్తున్న తరుణంలోనే ఏఐటియుసి కార్మిక సంఘం ఏర్పడిందని ఆ రోజు నుంచి ఈరోజు వరకు నిరంతరం కార్మికుల పక్షాన కార్మికుల హక్కుల కోసం ఎన్నో పోరాటాలు చేసి ఎన్నో కార్మిక చట్టాలను తీసుకువచ్చిన గొప్ప చరిత్ర ఒక్క ఏఐటీయూసీకే దక్కుతుందని అన్నారు. ఈనెల 31వ తేదీన చేవెళ్ల మండల కేంద్రంలో ఏఐటీయూసీ జెండా ఆవిష్కరణ జరుగుతుందని ఈ కార్యక్రమానికి కార్మికులు కర్షకులు రైతులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని వారు ఒక ప్రకటనలో తెలిపారు. ఏఐటీయూసీ జిల్లా కార్యవర్గ సభ్యుడు డప్పు శివయ్య, ఏఐటీయూసీ జిల్లా కౌన్సిల్ సభ్యురాలు వడ్ల మంజుల తదితరులు పాల్గొన్నారు.




# ఆదివాసుల అభివృద్ధిలో కనకరాజు పాత్ర గొప్పది

**- ఎస్పీ డి వీ శ్రీనివాస్ రావు**

**ఆసిఫాబాద్ అక్టోబర్ 26(నినాదంన్యూస్ )**
ఆదివాసుల సాంస్కృతి సంప్రదాయాలలో ముఖ్యభాగమైనటువంటి గుస్సాడి నృత్యాన్ని అభివృద్ధి చేసి మరొక తరానికి అందించిన గొప్ప వ్యక్తి కనకరాజు గారని జిల్లా ఎస్పీ డివి శ్రీనివాసరావు తెలియజేశారు. గుస్సాడి నృత్య అభివృద్ధిలో కనకరాజు గారు చేసిన కృషికి గాను ప్రభుత్వం వారికి పద్మశ్రీ పురస్కారంతో సత్కరించింది. దీనికిగాను వారు గుసాడి కనక రాజుగా సుపరిచితులయ్యారు. కనకరాజు గారి మృతి పట్ల ప్రగాఢ సానుభూతి వ్యక్తపరిచారు. అనంతరం మార్లవాయిలో వారి పార్థివదేహానికి పూలమాల అలంకరించి నివాళులు అర్పించారు. వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ధైర్యం తెలియజేశారు. ఆదివాసుల సంస్కృతి అభివృద్ధిలో ముఖ్యులైన పద్మశ్రీ పురస్కారం గ్రహిత అయినటువంటి కనకరాజు అంతక్రియలను ప్రభుత్వం అధికారిక లాంఛనాలతో నిర్వహిస్తునట్టు తెలియజేశారు. అనంతరం ప్రభుత్వ అధికారిక లంచనాల తో నిర్వహించిన అంతక్రియ కార్యక్రమాలలో పాల్గొన్నారు.



# ఈఎస్ఐ ఆసుపత్రి మందులు 'చెత్త'పాలు







**కాగజ్ నగర్ అక్టోబర్ 26( నినాదం న్యూస్) :** కొమరం భీం జిల్లా కాగజ్ నగర్ పట్టణంలోని కార్మిక రాజ్యా బీమా ఆసుపత్రి(ఈ ఎస్ ఐ) ఔషధాలు చెత్త పాలవుతున్నాయి. కార్మికులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని ఉద్దేశంతో ఏర్పాటుచేసిన ఈఎస్ఐ ఆసుపత్రిలో ఉన్నతాధికారుల పర్యవేక్షణ కరువై రోగులకు వైద్యం అందడం లేదు. ఆసుపత్రిలో రోగులకు పంపిణీ చేయాల్సిన ఔషధాలను సకాలంలో రోగులకు అందజేయకపోవడంతో ఆ ఔషధాల కాల పరిమితి ముగిసిన వాటిని చెత్తలో పడవేసి నిప్పటిస్తున్నారు. ఈ విషయం పలుమార్లు వెలుగులోకి రావడంతో ఆసుపత్రి సిబ్బంది శిథిలమైన నిరుపయోగం ఉన్న ఈఎస్ఐ క్వార్టర్లలో కాల పరిమితి ముగిసిన మందులను పడవేశారు. శనివారం ఈ విషయం వెలుగులోకి వచ్చింది. ఈ విషయమై ఆసుపత్రి సిబ్బందిని ఆ మందుల విషయమై ప్రశ్నించగా ఆ మందులు తమవి కావంటూ సమాధానం దాటవేశారు. ఉన్నతాధికారులు ఈ విషయంలో సమగ్ర విచారణ జరిపి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని కార్మికుల కోరుతున్నారు

# రహదారులకు మరమ్మతులు



**సిర్పూర్, అక్టోబర్ 26 (నినాదం న్యూస్) :** సిర్పూర్ నియోజకవర్గంలో దెబ్బతిన్న రహదారులు మరియు అటవీ శాఖ అనుమతులు లేక నిలిచిపోయిన రోడ్లకు, కార్జెల్లి నుండి గూడెం, దిందా వరకు మరియు కౌటాల నుండి తుమ్మిడిహెట్టి వరకు తాత్కాలిక మరమ్మత్తు పనులను ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా ఎమ్మెల్సీ దండే విఠల్ శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ మాట్లాడుతూ రాష్ట్ర గౌరవ ముఖ్య మంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి, గౌరవ ఇన్చార్జి మినిస్టర్ సీతక్క దృష్టికి తీసుకుని వెళ్ళగా వెంటనే మంత్రి ఎస్డీఎఫ్ పథకం కింద 76 లక్షల రూపాయలను వెంటనే తాత్కాలిక మరమ్మతులకోసం మంజూరు చేశారన్నారు. అదే విధంగా ఫ్లడ్ లో దెబ్బతిన్న రహదారుల కోసం సిర్పూర్ నియోజకవర్గానికి సుమారు కోటిన్నర రూపాయలను మరియు జిల్లాకు రూ.3 కోట్ల చొప్పున నిధులు కేటాయించడం జరిగిందన్నారు. ఈ రోజున కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల సంక్షేమానికి పెద్దపీట వేస్తుందని ప్రజా ప్రభుత్వం చిత్తశుద్ధితో గ్రామీణ ప్రాంతాలలో ఉన్న రహదారులను ప్రజలకు ఇబ్బంది కలగకుండా తక్షణమే చర్యలు చేపడుతోందని అన్నారు. అధికారులు మంజూరైన నిధులతో గ్రామీణ ప్రాంత రహదారులకు మరమ్మతులు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ డబ్బుల నానయ్య టీపీసీసి సభ్యులు అర్షద్ హుస్సేన్ నాయకులు రాచకొండ శ్రీవర్ధన్, ఉమ మహేష్ , బింకరి నారాయణ, డగె సురేష్, బోయిర్ రవి, సోయం లచయ్య, డోకి జలపతి, నికాడి గణేష్, నిష్ఠూరి సత్తి, తదితరులు పాల్గొన్నారు

# అల్ఫోర్స్ నరేందర్ రెడ్డికి కాంగ్రెస్ అధిష్టానం పిలుపు

- **అధిష్టానం పిలుపుతో హుటాహుటిన ఢిల్లీకి పయనం**
- **పలువురు ఢిల్లీ పెద్దలతో భేటీ అయ్యే అవకాశం**
- **గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో ముందు వరుసలో నరేందర్ రెడ్డి**



**కరీంనగర్, అక్టోబర్ 26(నినాదం న్యూస్) :** కోడ్ కూయక ముందే గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికలపై వాడి వేడి పెరిగిపోతుంది. నోటిఫికేషన్ రాకముందే అధికార కాంగ్రెస్ పార్టీలో ఆసక్తికర చర్చ మొదలైంది. అదృష్టం ఉంటే కోరుకున్న రాజకీయ పార్టీ నుంచి టికెట్ రావచ్చు అనుకుంటారు కొందరు. కానీ అధికార కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్సీ ఎన్నికలను ప్రతిష్టాత్మకంగా తీసుకోవడంతో ఇప్పటికే ప్రచారంలో ముందు వరుసలో దూసుకుపోతున్న ప్రముఖ విద్యావేత్త డాక్టర్ వి నరేందర్ రెడ్డిని సరైన వ్యక్తిగా భావించి ఢిల్లీ పెద్దల నుండి పిలుపు వచ్చినట్లు తెలిసింది. నరేందర్ రెడ్డి గత కొన్ని నెలలుగా ప్రచారంలోకి దిగి తమదైన శైలిలో ప్రచారం చేపడుతూ ముందుకు దూసుకుపోతున్నారు. దీంతో పట్టభద్రుల మండలి పోరులో కాంగ్రెస్ పార్టీ తరఫున ఆశావహులలో ముందు వరుసలో నిలిచారు. ఎమ్మెల్సీ ఎన్నికలపై నజర్ వేసిన అధికార కాంగ్రెస్ పార్టీ పెద్దలు, సీఎం రేవంత్ రెడ్డి గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికలు జరిగే నిజామాబాద్, ఆదిలాబాద్, మెదక్, కరీంనగర్ జిల్లాల్లో కాంగ్రెస్ పార్టీలో టికెట్ ఆశిస్తున్న వారిలో విద్యాసంస్థల అధినేతగా, సామాజికవేత్తగా, సంఘసంస్కర్తగా, ప్రజాబలం కలిగిన నాయకుడిగా వి నరేందర్ రెడ్డి ముందు వరుసలో నిలవడంతో పార్టీ అధిష్టానం నజర్ ఆయన పై పడింది. అంతేకాక నరేందర్ రెడ్డికి ఆయా జిల్లాల్లో పట్టభద్రుల నుంచి కూడా మద్దతు పెరుగుతుండటం, పట్టభద్రులను నమోదు చేయడంలో కూడా నరేందర్ రెడ్డి ముందు వరుసలో నిలవడం ఆయనకు కలిసి వచ్చిన అంశంగా భావిస్తున్నారు. పలువురు ఆశావహులు పోటీ పడుతుండటంతో ఈసారి డాక్టర్లు, విద్యావేత్తలు. న్యాయవాదులు, మేధావులు బరిలో ఉంటున్నట్లు ప్రకటించడంతో పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలను కాంగ్రెస్ అధిష్టానం ఎంతో ఛాలెంజ్ గా తీసుకొని గెలుపు గుర్రాన్ని బరిలో నిలపాలని భావిస్తుంది. కరీంనగర్ పట్టభద్రుల నియోజకవర్గం ఎమ్మెల్సీగా విద్యావేత్త నరేందర్ రెడ్డి అయితే సరైన వ్యక్తి అని భావిస్తున్నట్లుగా తెలిసింది. అంతేకాకుండా ఇప్పటివరకు ఎమ్మెల్సీగా కొనసాగుతున్న కాంగ్రెస్ నేత తాటిపర్తి జీవన్ రెడ్డి పదవీకాలం 2025 మార్చి 29తో ముగియనుండడంతో అధిష్టానం ఈసారి కొత్త వ్యక్తికి అవకాశం ఇచ్చే అవకాశాలు మెండుగా ఉన్నట్లుగా ప్రచారం జరుగుతుంది. అందరికంటే ముందుగా నరేందర్ రెడ్డి ఎమ్మెల్సీ ప్రచార కార్యాలయాన్ని కరీంనగర్, నిజామాబాద్, ఆదిలాబాద్ లో ప్రారంభించడంతో పాటు ప్రచారంలో దూసుకుపోవడం, ఏ పార్టీ వారు టికెట్ ఇచ్చిన ఇవ్వకపోయినా ఇండిపెండెంట్ గా నైనా పోటీ చేసేందుకు సిద్ధంగా ఉన్నానని ప్రకటించడంతో అధిష్టానం అలాంటి వ్యక్తిని ముందే పార్టీ టికెట్ ఇచ్చి ప్రకటిస్తే 100% విజయం సాధిస్తాడని నిర్ధారణకు వచ్చినట్లు రాజకీయ పరిశీలకులు భావిస్తున్నారు. ఏదిఏమైనాప్పటికీ విద్యావేత్త నరేందర్ రెడ్డి కి శనివారం కాంగ్రెస్ పార్టీ అధిష్టానం, సీఎం రేవంత్ రెడ్డి నుంచి పిలుపు రావడంతో ఆయన హుటాహుటిన హైదరాబాద్ కు వెళ్లడం ఆయన వర్గీయుల్లో టికెట్ నరేందర్ రెడ్డి కి వస్తుందన్న చర్చ మొదలైంది. కచ్చితంగా నరేందర్ రెడ్డికి అధికార కాంగ్రెస్ పార్టీ టికెట్ వస్తుందన్న ప్రచారం విస్తృతంగా జరుగుతుంది. ఒకవేళ ఆయనకు టికెట్ కనుక ఇచ్చినట్లయితే గెలుపు నల్లేరు మీద నడకే నని భారీ మెజారిటీతో గెలుపొందే అవకాశాలు మెండుగా ఉన్నాయని ఆయన అభిమానులు, ఆయన పూర్వ విద్యార్థులు, పట్టభద్రులు పలు విద్యాసంస్థల నిర్వాహకులు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.

# అవినీతి ఆరోపణలతో నలుగురు పోలీసుల సస్పెన్షన్

**ఆసిఫాబాద్ అక్టోబర్ 26(నినాదం న్యూస్) :** కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లాలో అవినీతి ఆరోపణలు ఎదుర్కొంటున్న కాగజ్ నగర్ రూరల్ పోలీస్ స్టేషన్ లో గతంలో ఎస్సైగా విధులు నిర్వహించిన ఎస్ ఐ గా సోనియా, అదే పోలీస్ స్టేషన్ లో విధులు నిర్వహిస్తున్న ఏ ఎస్ ఐ,మను, ఇద్దరు హెడ్ కానిస్టేబుల్ . ఉమేష్, రమేష్ లను సస్పెండ్ చేస్తూ ఉత్తర్వులు జారీ చేసిన మల్టీ జోన్ వన్ ఐజి చంద్రశేఖర్ రెడ్డి.. గతంలో కాగజ్నగర్ రూరల్ పోలీస్ స్టేషన్లో ఎస్సైగా విధులు నిర్వహించిన సోనియా ఒక కేసు విషయంలో అవినీతికి పాల్పడినట్టు ఆరోపణలు రావడంతో జిల్లా ఎస్పీ డివి శ్రీనివాసరావు విచారణ జరిపి ఇచ్చిన రిపోర్ట్ ఆధారంగా మల్టీ జోన్-1 ఐజి చంద్రశేఖర్ రెడ్డి ఉత్తర్వులు జారీ చేశారు.

## పేకాట స్థావరంపై టాస్క్‌ఫోర్స్ దాడి..

### నిందితుల పట్టివేత



**ఆసిఫాబాద్ అక్టోబర్ 26(నినాదం న్యూస్) :** కొమురంభీం ఆసిఫాబాద్ జిల్లా ఎస్పీ. శ్ర?డీవీ.శ్రీనివాస రావు , ఆదేశాల మేరకు బెజ్జూర్ మండలం సలుగుపల్లి గ్రామ శివారు లో ఉన్న అటవీ ప్రాంతాల్లో పేకాట ఆడుతున్న వారి పై దాడిచేసి అందులో దొరికిన వరిని పట్టుకొని విచారించగ వారి పేర్లు . చౌదరి.చంద్ర శేకర్, రౌత్. గంగాధర్, దొరికిన వారిని పట్టుకోని విచారించ గ మొత్తం 16 మంది కలసీపేకాట ఆడినట్లు అనీ చెప్పి పాలీసులను చూసి పారిపోయిన వారి వీవరాలు డొకె . రాజన్న,. గండే.తిరుపతీ వెంకన్న గున్నాజీ, బోర్య్యాటే. గౌతం, నాయిని.లక్ష్మాజీ , అడపా.తిరుపతి, రమేష్,రోహిత్. అలి.తిరుపతి సంతోష్. శేఖర్, మహేష్. ఎల్కరి. హనుమంతు.అక్కడి నుండి పారిపోయారు అనీ తెలిపనారు వారి వద్ద నుండి 5,200/- నాగదు మరియు 2 మోటర్ బైక్స్ ను స్వాధీనం చేసుకొని బేజ్జుర్ పోలిస్ స్టేషన్ లో అప్పగించినట్లు టాస్క్ ఫోర్స్, సీ ఐ.రాణా ప్రతాప్ తెలిపారు..ఈ టాస్క్ లో పాల్గొన్న వారు సీ ఐ . రాణా ప్రతాప్, ఎస్ ఐ.వెంకటేష్ ,పి సీ.రమేష్, మధు ఇంకా సిబ్బంది పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర లీగల్ సెల్ జాయింట్ కన్వీనర్‌గా జీడి రవితేజ



**జమ్మికుంట, అక్టోబర్ 26 (నినాదం న్యూస్) :**
హుజరాబాద్ కోర్టులో న్యాయవాదిగా పనిచేస్తున్న జీడి రవితేజ ను టిపిసిసి లీగల్ సెల్ జాయింట్ కన్వీనర్ గా నియమించడం జరిగిందని జి డి రవితేజ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా జీడి రవితేజ మాట్లాడుతూ గతంలో ఎన్ ఎస్ యు ఐ యూత్ కాంగ్రెస్ లో గత 12 సంవత్సరాల నుండి పనిచేసిన అనుభవంతో నన్ను గుర్తించి నా నియమకానికి కృషి చేసిన రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్, నియోజకవర్గ ఇంచార్జి ఒడితల ప్రణవ్ బాబు ఆశీస్సులతో నన్ను రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ లీగల్ సెల్ రాష్ట్ర జాయింట్ కన్వీనర్ గా నియమించిన లీగల్ సెల్ రాష్ట్ర చైర్మన్ అశోక్ గౌడ్ కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేస్తూ నాకు ఇచ్చిన ఈ బాధ్యతను పార్టీ కోసం పరిపూర్ణంగా పనిచేస్తానని కాంగ్రెస్ పార్టీ నాయకుల కోసం కార్యకర్తల కోసం పూర్తి స్థాయిలో లీగల్ సెల్లో అన్ని కేసులు వాదిస్తానని కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల కేసులు కూడా వాదిస్తానని పూర్తిగా వారికీ అండగా ఉంటారని ఈ సందర్భంగా తెలియజేస్తున్నాను. నా నియమకానికి పూర్తిస్థాయిలో సహకరించిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను అని రవితేజ తెలిపారు.

## ఎమ్మెల్యే గంగులను పరామర్శించిన ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్, ఎమ్మెల్యే కవ్వంపల్లి



**కరీంనగర్, అక్టోబర్ 25(నినాదం న్యూస్) :** మాజీ మంత్రి, ఎమ్మెల్యే గంగుల కమలాకర్ ను నేడు ఆయన నివాసంలో ప్రభుత్వ విప్ అది శ్రీనివాస్, మానకొండూరు ఎమ్మెల్యే డా.కవ్వంపల్లి సత్యనారాయణ పలువురు కాంగ్రెస్ పార్టీ నేతలతో కలిసి పరామర్శించడం జరిగింది. ఇటీవల పరమపదించిన ఎమ్మెల్యే గంగుల కమలాకర్ తల్లి చిత్రపటానికి నేతలు పుష్పాంజలి ఘటించి నివాళులర్పించి, అనంతరం ఎమ్మెల్యే గంగుల కమలాకర్ కుటుంబ సభ్యులను పరామర్శించారు. కాంగ్రెస్ నేతలు డిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ కోమటిరెడ్డి పద్మాకర్ రెడ్డి, బెజ్జంకి మార్కెట్ కమిటీ చైర్మన్ పులి కృష్ణ, జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షులు మడుపు మోహన్, గడ్డం శ్రీరామ్, బొమ్మ ఈశ్వర్ గౌడ్, బోనాల మురళి మనోహర్, గంపల శ్రీనివాస్ నాకు, సలీముద్దీన్, దీకొండ శేఖర్ తదితరులు ఉన్నారు.

## కేవీకే అధ్వర్యంలో పట్టు రైతుల క్షేత్ర సందర్శన



**గరిడేపల్లి అక్టోబర్ 26(నినాదం న్యూస్):** సూర్యాపేట జిల్లా గరిడేపల్లి మండలం గడ్డిపల్లి కేవీకేలో పట్టు పరిశ్రమలో మూడు రోజుల నైపుణ్య శిక్షణ పొందుతున్న రైతుల బృందం నల్గొండ జిల్లా చిట్యాల మండలం వాణిపాక గ్రామానికి చెందిన ఉపేందర్ మల్బరి క్షేత్రాన్ని రైతుల బృందం సందర్శించినట్లు కేవీకే సీనియర్ సైంటిస్ట్ అండ్ హెడ్ ఇన్చార్జ్ డి.నరేష్ తెలిపారు. శిక్షణ లో భాగంగా రైతుల బృందాన్ని పట్టు పరిశ్రమను అధ్యయనం చేయడానికి గాను ప్రాంతీయ పట్టు పరిశోదనా, కేంద్ర పట్టు మండలి,ములుగు వారి ఆర్ధిక సహకారంతో నిర్వహించి నట్లు శాస్త్రవేత్త డా వినోద్ కుమార్ యాదవ్ తెలిపారు.రైతు స్థాయిలో పట్టు పరిశ్రమను నిర్వహించడం, మార్కెటింగ్ మరియు పట్టు దారం తీయడం తదితర అంశాల పై అవగాహనా కల్పించామన్నారు.ఈ కార్యక్రమంలో కేవీకే పట్టు విభాగ శాస్త్రవేత్త డాక్టర్ మాధురి శాస్త్రవేత్త,శ్రీ నర్సిరెడ్డి అసిస్టెంట్ డైరెక్టర్ అఫ్ సీరికల్చర్,అభ్యుదయ రైతు జల్లాపుండరీకం మరియు 40 మంది రైతులు పాల్గొన్నారు.

# గ్రామ పంచాయతీ ఎన్నికల్లో పోటీకి ఎంఐఎం అధినేత గ్రీన్ సిగ్నల్

- **స్థానిక సంస్థల ఎన్నికలకు పార్టీశ్రేణులను సన్నద్ధం చేయాలని గులాం అహ్మద్‌కు ఎంఐఎం చీఫ్ ఆదేశం**
- **కోరుట్ల, పెద్దపల్లి పట్టణ ఎంఐఎం కమిటీ ఎన్నికలు**
- **హాజరు కానున్న సభ్యత్వ నమోదు ఇన్‌చార్జ్ సమద్ బిన్ అబ్దాత్**



**కరీంనగర్, అక్టోబర్ 26(నినాదం న్యూస్) :** రాబోయే గ్రామపంచాయతీ ఎన్నికలతో పాటు మండల పరిషత్, జిల్లా పరిషత్, మున్సిపల్ ఎన్నికలకు పార్టీ శ్రేణులను సన్నద్ధం చేయాలని ఎంఐఎం పార్టీ అధినేత, హైదరాబాద్ ఎంపీ, బారిష్టర్ అసదుద్దీన్ ఓవైసీ, కరీంనగర్ ఎంఐఎం అధ్యక్షుడు సయ్యద్ గులాం అహ్మద్ హుస్సేన్ ను ఆదేశించారు. ఎంఐఎం పార్టీ కేంద్ర కార్యాలయం దారుస్సలాంలో శనివారం ఎంఐఎం అధినేత బారిష్టర్ అసదుద్దీన్ ఓవైసీ ని, గులాం అహ్మద్ హుస్సేన్ మర్యాదపూర్వకంగా కలిశారు. స్థానిక సంస్థల ఎన్నికలకు సంబంధించిన పలు అంశాలపై మాట్లాడినట్లు తెలిపారు. రాబోయే గ్రామ పంచాయతీ ఎన్నికల్లో కరీంనగర్ ఉమ్మడి జిల్లాలో పోటీ చేయడానికి తమ అధినేత గ్రీన్ సిగ్నల్ ఇచ్చినట్లు చెప్పారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ వర్గాలను కలుపుకొని స్థానిక సంస్థల ఎన్నికల్లో పోటీ చేసి సత్తా చాటుతామన్నారు. స్థానిక సంస్థల ఎన్నికలకు సంబంధించి ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా పార్టీ శ్రేణులను ఎన్నికలకు సిద్ధం సిద్ధం చేయాలని ఆదేశాలు ఇచ్చారన్నారు. హైదరాబాద్ మాదిరిగా కరీంనగర్ పట్టణంలో రాత్రి 12 గంటల వరకు వ్యాపార వాణిజ్య సముదాయాలను తెరిచి ఉండేలా చొరవ తీసుకోవాలని తమ అధినేత అసదుద్దీన్ ఓవైసీకి విన్నవించినట్లు గులాం అహ్మద్ తెలిపారు. తమ అధినేత ఆదేశాల మేరకు ఆదివారం మధ్యాహ్నం కోరుట్ల పట్టణ కమిటీ ఎంఐఎం పార్టీ ఎన్నికలు జరుగుతాయని, సోమవారం పెద్దపల్లి పట్టణ కమిటీ ఎన్నికలు నిర్వహించనున్నట్లు వెల్లడించారు. ఎన్నికల నిర్వహణకు ఎంఐఎం పార్టీ సభ్యత్వ నమోదు ఇంచార్జ్ సమద్ బిన్ అబ్దాత్ రానున్నారని, ఆయన పర్యవేక్షణలో ఈఎన్నికలు జరుగుతాయని పేర్కొన్నారు.

# నిజాయితీగా సేవ చేయుటకు ముందుకు వచ్చా ఆశీర్వదించండి

- **డిగ్రీ కాలేజీల ఫీజు రీయింబర్స్ మెంట్ పై 2007 సంవత్సరం నుండి ప్రభుత్వనికి లెటర్లు రాస్తున్న**
- **తెలంగాణ వ్యాప్తంగా అన్ని జిల్లాల్లో ప్రైవేటు విద్యాసంస్థల సమస్యలపై పోరాటం చేశాను**
- **పట్టభద్రుల ఉమ్మడిజిల్లాల అభ్యర్థి యాదగిరి శేఖర్ రావు**



**కరీంనగర్, అక్టోబర్ 25(నినాదం న్యూస్) :** హాజీపూర్ మండలం, లక్షెట్టి పేట మండలం, దండేపల్లి మండలం, జన్నారం మండలం లో వివిధ ప్రభుత్వ , ప్రైవేటు కళాశాలాలు , పాఠశాలలలో ఉపాధ్యాయతో ఓటు అడుగుతూ,ఎమ్మెల్సీ అభ్యర్థి యాదగిరి శేఖర్ రావు ప్రచారం చేశారు. ఈ సందర్బంగా మాట్లాడుతూ, డిగ్రీ కళాశాలల ఫీజు రియంబర్స్ మెంట్ పైన లెటర్స్ రాయడం జరిగింది మంత్రులకు, ముఖ్యమంత్రికి,ఉప ముఖ్యమంత్రి కి ప్రతి రోజు ఒక లేక రాస్తానే ఉన్నాను సలహాదారులకు మెయిల్స్ ద్వారా సంప్రదించడం జరిగింది. డిగ్రీ కాలేజీ ఫీజు రీయింబర్స్ మెంట్ పై ఎపుడో 2007 లో ఫీజు రీయింబర్స్ మెంట్ ప్రారంభించ ప్రభుత్వం నేటికీ సకాలంలో చెల్లించకపోవడం వాళ్ళ ఫీజు రీయింబర్స్ మెంట్ ప్రైవేట్ కళశాలల పతనం అవ్వడానికి కారణంగా మారిందన్నారు.ప్రైవేట్ విద్య సంస్థ తరుపున ప్రశ్నస్తా ప్రభుత్వ ఉపాధ్యాయుల చాలా సమస్య పైన పూర్తి అవగాహన ఉందని మీ ఆశీర్వాదం తో ఎమ్మెల్సీ గా గెలిపించండి మీ సమస్య పైన కూడా పోరాటం చేస్తానని ట్రస్మా సంఘం బలపరుస్తున్న గ్రాడ్యుయేట్స్ ఎమ్మెల్సీ అభ్యర్థి యాదగిరి శేఖర్ రావు గా మీ ముందుకు వస్తునన్నారు.నేను ఏ పార్టీ వ్యక్తిని కాదు, మీకు సేవకుడిగా నన్ను ఆశీర్వదించండని కోరారు.పట్టభద్రులంతా నవంబర్ 6వ తేదీలోగా ఓటర్లుగా నమోదు చేసుకోవాలని ఆయన అన్నారు. నాలుగు ఉమ్మడి జిల్లాలోని పట్టభద్రుల సమస్యలపై ప్రభుత్వంతో పోరాటం చేయడానికి తాను సిద్ధంగా ఉన్నానని అన్నారు. 22 సంవత్సరాలుగా ట్రస్మా ఫౌండర్ సభ్యుడిగా అధ్యక్షుడిగా ప్రైవేటు పాఠశాలల యాజమాన్యాలకు ఉపాధ్యాయులకు ఎలాంటి సమస్యలు వచ్చిన పరిష్కరించడంలో ముందున్నట్లు ఆయన తెలిపారు. ప్రైవేటు పాఠశాలల్లో పనిచేసే ఉపాధ్యాయులకు కరోనా సమయంలో నెలకు 25 కిలోల సన్నబియ్యం 2000 రూపాయలు అప్పుడున్న కేసీఆర్ ప్రభుత్వ పెద్దలను ఒప్పించి రాష్ట్రంలోని 2,25,100 మంది ప్రైవేటు ఉపాధ్యాయులకు అందించేలా కృషి చేశానని అన్నారు. ఇంతే కాకుండా ప్రభుత్వం వసూలు చేస్తున్న విద్యా సెస్సు ఇప్పటి వరకే కేంద్ర ప్రభుత్వ వద్ద కోట్లాది రూపాయలు వృధాగా ఉందని, ప్రైవేటు విద్యాసంస్థల్లో పనిచేసే ఉపాధ్యాయులకు 10 లక్షల బీమా కోసం, 10 లక్షల ఆరోగ్య సంరక్షణ కోసం ఆ నిధులను ఖర్చు చేయాలని ఆయన డిమాండ్ చేస్తా కేంద్ర ప్రభుత్వం పై ఒత్తిడి తీసుకురావడానికి ప్రైవేటు విద్యాసంస్థల ఉపాధ్యాయుల తరఫున మాట్లాడే గళం గా ఉండడానికి తాను ముందుకు వచ్చానని అన్నారు. ఈ కార్యక్రమం లో ఏనుగు శ్రీకాంత్ రెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి , రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ రాపోలు విష్ణు వర్ధన్ రావు, స్టేట్ ఈసీ మెంబర్ పద్మ చరణ్, దండేపల్లి లక్ష్మి నారాయణ జిల్లా ఈసీ మెంబర్, ఎ. సతీష్ జన్నారం ట్రస్మా అధ్యక్షులు, ఎస్.మధుసూదన్, శ్రీనివాస్ల, మండల అధ్యక్షులు, కిశోర్ ట్రస్మా మెంబర్, రాయమల్లు ట్రస్మా మెంబర్ ఇతరులు పాల్గొన్నారు

# బీజేపీ ఆన్‌లైన్ సభ్యత్వాలకు గ్రామాల్లో విశేష స్పందన

- **ఓబీసీ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి ఆకుల రాజేందర్**

**జమ్మికుంట, అక్టోబర్ 26 (నినాదం న్యూస్) :** బిజెపి ఆన్ లైన్ సభ్యత్వాలకు పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లో విశేష స్పందన లభిస్తుందని ఓబీసీ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి ఆకుల రాజేందర్ ఒక ప్రకటనలో తెలిపారు. సభ్యత్వ నమోదు కార్యక్రమంలో భాగంగా శనివారం జమ్మికుంట మండలంలోని వావిలాల నాగారం నగురం గ్రామాల్లో సభ్యత్వ నమోదు కార్యక్రమం నిర్వహించినట్లు ఆయన తెలిపారు. సభ్యత్వ నమోదు కొరకు మండలంలోని ఏ గ్రామానికి వెళ్లిన ముఖ్యంగా యువకులు ఘనంగా స్వాగతం పలుకుతూ స్వచ్ఛందంగా సభ్యత్వ నమోదు తీసుకుంటున్నారని ఆయన తెలిపారు. దేశానికి ప్రధాని మోడీ సేవలు అవసరమని భవిష్యత్తులో దేశం బాగుండాలంటే బిజెపి ప్రభుత్వాలే రావాలని గ్రామీణ ప్రాంతాల్లో సైతం యువతీ యువకుల తోపాటు గ్రామస్తులు కూడా బిజెపి సభ్యత్వ నమోదు కార్యక్రమంలో ఉత్సాహంగా పాల్గొంటున్నారని ఆయన తెలిపారు. మండల సభ్యత ప్రముఖ ఆకుల రాజేందర్ బిజెపి మండల అధ్యక్షుడు సంపెల్లి సంపత్ రావు ఆధ్వర్యంలో మండలంలోని వివిధ గ్రామాల్లో పర్యటిస్తూ పోలింగ్ బూత్ అధ్యక్షుల ద్వారా సభ్యత్వ నమోదు కార్యక్రమం చేయడం జరుగుతుందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు బాసాని సత్తయ్య తోడి గణేష్ స్వరూప రాణి మేడిపల్లి సమ్మయ్య సదానంద చారి తదితరులు పాల్గొన్నారు.

